# మార్పు కావాలా?

ఆమెరికా చూసివచ్చేందుకు మార్గాలున్నాయి. ఉద్యోగ రీత్యా వెళ్లక్కర్లేదు, ఉపకారవేతనం పొంది వెళ్ళక్కర్లేదు. వైద్యం చేయించుకోటాని వెళ్ళచ్చు, అక్కడ మనబంధువులుంటే, బంధువుగా, దేశం చూసిరావటానికి మూడునెలలు అనుమతిస్తారు. ఎక్స్‌టెన్షన్ తెచ్చుకోవచ్చు. కారణం చూపగలగాలి, కౌసల్య బంధుగా అమెరికా వెళ్ళినప్పుడు, తక్కువ వ్యవధిలోనే చాలా చూసింది. ముఖ్యంగా ప్రకటనలు బాగా ఆకర్షించాయి, టివిమీద రకరకాల ప్రకటనలు చూసింది వూళ్లో తిరుగుతూ, హెలికాప్టర్‌కి పెద్దతోకలాగా గుడ్డచక్కగా యెగురుతూ కనబడింది. కంప్యూటర్ కోర్స్ నేర్పబడును అని ప్రకటన పెద్ద అక్షరాలు నిలకడగా కనిపిస్తుంటే తలెత్తి చూసింది.

అండర్‌గ్రౌండ్ రైల్వేస్టేషన్లో గోడలమీద ప్రకటనలు చూసింది చదివింది. ఒకవుద్యోగం నుండి బర్తరఫ్ కాక ముందే, లేక నీకా జాబ్ నచ్చకపోతే, మరొక ఉద్యోగం తెచ్చుకోటమెలాగు? అర్జీదారుముఖాన కవరుంటుంది, కళ్ళదగ్గర కన్నాలుంటాయి మెడవరకు టోపీలాగావుంటుంది చాలా వినోదమిచ్చాయి ప్రకటనలు

ఇంట్లోవయసు మళ్ళిన వారికిచాదస్తమెక్కువౌతున్నది- అది తెలుసుకోరు కౌసల్య సహనం ఖర్చయిపోతున్నది విడాకులకు అప్లై చేయకుండా, భర్తను కోల్పోకుండా కొన్నాళ్లు స్వేచ్ఛ పొందటమెలాగు, అని ఆలోచించింది కౌసల్య అమెరికాలోని ప్రకటనలు గుర్తువచ్చాయి, దినపత్రికకు ప్రకటన పంపింది డబ్బు చెల్లించింది,

గృహోద్యోగుడు కావలెనా? వివరములకు యీ నెంబర్ పోస్ట్‌బాక్స్‌కి వ్రాసి తెలుసుకోవచ్చు. లేదా ఫోన్ నంబర్ గమనించండి. అని రోమన్ అంకెలలో నంబర్ యిచ్చింది.

కొన్నాళ్ళేమి జరగలేదు. ఆ సంగతి మరిగున పడింది. కాని హఠాత్తుగా పోస్టుద్వారా, తన ప్రకటనకు జవాబువచ్చింది విప్పి చదివింది కౌసల్య.

మీరు వినోదిని దినపత్రికలో ప్రకటించిన ప్రకటన చదివాను. నేను తొమ్మిదవతేదీన హోటల్ చిత్రాలో, విచిత్ర అనే రూమ్‌లో బసచేస్తాను. మీరు మీ అవకాశం చూసుకుని ఫోన్‌చేసిరావచ్చు. మనము ఇంటర్వ్యూ పెట్టాకుందాము, యేం చెయ్యాల్సిందీ తీర్మానిద్దాము. వివరాలు తెలుసుకో గోరుతాను దశరథుని మొదటి భార్య అని సంతకం చేసింది జవాబిచ్చిన దరఖాస్తుదారు.

కౌసల్య నవ్వుకున్నది. సమయంగుర్తు పెట్టుకుని యిల్లు నీటుగా సద్ది, ఫ్లాస్కులో టీ పోసి, టిఫిన్‌బాక్స్ బల్లమీదుంచి చీటీరాసి పూలవాజ్ కి అతికించింది. టాక్సీలో వెళ్ళింది,

కాలింగ్‌బెల్ వినబడగానే, వెళ్ళితలుపు తీసింది.

"నమస్తే" అని తలుపు తీసి నిలబడింది. లోపలికిరానిచ్చి అలాకూచోండి. అని తాను యెదురుగా సోఫాలో కూచున్నది.

చిత్రంగా తన యీడు స్త్రీయే అప్లైచేసింది అని నవ్వ వచ్చింది కౌసల్యకు మరో అదృష్టం పోలికలు చాలా దగ్గరగా వున్నాయి బసచేసిన రూమ్ బావున్నది. నిలువుటద్దం.

టీ బిస్కట్లు ట్రేలోపుంచి యెదురుగా గుండ్రనిబల్ల మీదుంచింది దశరథుని పట్టమహిషి.

చిత్రంగా మనపేర్లు గూడా ఒకటే, సరిగ్గా చూపు ఆనని వారూ, పెద్దగా అనుమానాలు లేనివారూ వేరే స్త్రీ అని గుర్తించలేరు అన్నది నవ్వుతూ, కౌసల్యనిలువుటద్దంలో పరిశీలనగా చూసి తృప్తిపడింది,

అవును నేనూ అదే అనుకున్నాను, కాని యెందుకలా ప్రకటనయిచ్చారో తెలుసుకుందాము ముందు చాలామంది స్త్రీలు, యింట్లో మొగుడనేవాడు లేకపోతే మీజరబుల్‌గా ఫీల్ లౌతారు. కనీసం తిట్టుకోటాకన్నా. యేవగించుకోటానికన్నా, లేదా సూటిపోటీ మాటలను కోవాలన్నా, గేలిచేసికోటానికన్నా బాగాచనవున్న స్వంతమనిషి కావాలి యేమంటారు? టీ అందుకున్నది దరఖాస్తుదారు.

అదంతా నిజమే నేనూ మీతో యేకీభవిస్తాను, కానికొంత మంది భర్తలకు చాదస్తం మితిమీరి, విసుగుకలిగిస్తుంది. సహనం చస్తుంది. అందుకని యీప్రయోగం చేసి చూడాలనుకున్నాను ఊరికివెళ్లవచ్చు. బంధువు యింట్లో వుండవచ్చును కోండి కాని అక్కడి కొచ్చి తెచ్చేస్తారు భర్తగారు. పరాయి వాళ్లెదుట భర్తను కడగలేను. అంటే పాతివ్రత్యంలో అది గూడా ఒకభాగమన్నమాట అని నవ్వింది కౌసల్య

మీకు యిబ్బంది యేదైనావుటే ప్రయోగం ఆపేయుచ్చు దరఖాస్తుచింపేయుచ్చు. అనిక్లియర్‌చేసి టీ తాగుతున్నది.

అబ్బెబ్బే ఇబ్బందేమీలేదు నాకూ యీవ్రయోగం చేసిచూడా అని వుత్సాహంగా వున్నది. ఇంటియజమాని అలవాట్లూ, తిండి నిద్రా మొదలైన అలవాట్లు తెలుసుకోవాలి సెంట్‌వాడతారా షేవింగ్ క్రీమ్, తలకు వాడేవీ వినాలి అని నవ్వింది.

సెంట్ వాడరుగానీ, ఇంగ్లీష్‌లెదర్, బ్రిల్‌క్రీమ్ స్మోకింగ్ లేదుగానీ, పూదొత్తుల పొగకావాలి, మిరియం కాల్చి పీల్చటం లవంగాలు కాల్చి తినటం, మిరియాల కషాయం పాలతోనూ, పాలులేకుండానూ తీసుకుంటారు. కామన్‌కోల్డ్ పట్టుకుంటూ వుంటాంది- అందుకూ అవి కాఫీలో గానీ టీలోగానీ మిరియం పొడివేసి తాగుతారు, మరికొన్ని అలవాట్లూ చెప్పింది కౌసల్య

థాంక్స్. మీఅలవాట్లూ, దినిచర్యా చెప్పండి నేనలా నటించద్దూ. హాబీస్. సంగీతం, సాహిత్యం, క్లబ్బులూ యితరఅలవాట్లూ బిస్కట్లు తింటున్నది దశరధుని పట్టమాహిషి,

అంత బాదరబందీలేదు నాకు. మొదటి రెండింటితో సంబంధమున్నది. కాని ముఖ్యమైనది తాలిమి. నేను కట్టి మిచ్చుకోలేదు. అందుకని వోర్చువాడాను. కానీ నాకూ వయస్సు మళ్లింది చూడండి. అందుకని కొన్నాళ్లు మార్పుకోసం చూస్తు న్నాను మీతో కాంటాక్టు వుంటుంది నాకు. అయేగ్పాటు చేస్తా, అవకాశం కలిగితే రహస్యంగా కలుసుకుందాము. మీకు యెప్పుడు వెళ్ళిపోవాలనుంటే అప్పుడే వెళ్ళిపోవచ్చు. ఇబ్బం దేమీవుండుదు, అన్నది అహల్య.

మీరెట్లా అనుకూలంగా వున్నదీ కొద్దిగావర్ణించాలి అప్పుడు నావని సుకరమౌతుంది మాఅయనపోయి నాలుగేళ్ళ

యిందిచూడండీ పిల్లలు విదేశ్లోవున్నారు కొంతస్వేచ్ఛ లభిం చిందన్నమాటనాకు మళ్లా లోబడివుండాలి లేదా, అనుకూలంగా వన్నావుండాలి అన్నది దరఖాస్తువడేసినామె.

అదే యిబ్బంది వూరికేలోబడి వుండటమేగాక, అనుకూ లంగావుండటమేగాక! వాళ్ళ వాళ్ళురాగానే యెదురేగి వాటేసు కుని, చిక్కిపోయినారవాలి, పూసుకు తిరగాలి. అయ్యో ఎంత జబ్బు చేసిందో అనాలి, చొక్కాలూ, లాగూలూ కుట్టించాలి. మా అబ్బాయి వచ్చాడని యింటిటికి వెళ్ళి దండోరా వేసినా సరే. పేరంటం పిలిచినాసరే. అన్నది కౌసల్య నవ్వకుండా కోవం పైకిరాకుండా జాగ్రత్తపడింది.

ఆడవాళ్ళకూడా చొక్కాలాగూలేనా ఖర్మ అదేం ఆ చారమో! అని నవ్వటం మొదలెట్టింది అప్లైచేసినామె కౌసల్య లోపల దాగివున్న బాధ అర్థమయే నవ్వుతున్నది.

ఇద్దరూ కొద్దిసేపు నవ్వుకున్నారు.

యెక్కడికెళ్లా? వాళ్లెవరో బొట్టుపెట్టాలనివస్తే నువ్వు కనిపించలేదు. మరొకామె యేదో అప్పుకావాలని అడుగుతూ వచ్చింది. యెక్కడేం పెట్టుకున్నావో నాకేం తెలుస్తుంది! విసుక్కున్నాడు యింటి పెద్ద, భర్త.

యెక్కడికెళ్ళలా, ఈపక్కనే రామాలయాని కెళ్లొవచ్చే వాళ్ళ తా మీకోసమేవస్తారని గర్వంగా అంటిరే మీరు నాకోస యెవరూ వచ్చేవారులేరుగదా అని వెళ్లాను. బొట్టుమీకే పెట్టచ్చు యెక్కడేమున్నయ్యో యెందుకు తెలియదూ? జల్లెడ రోకలి, పొత్రం, వూరగాయ, కారం పొట్లం, నిమ్మవురగాయ కొత్తది,

పాత చింతకాయ. పువ్వుగోంగూర, అన్నీ అడిగిన వారికి. అడిగినది లేదనకుండా యిస్తుంటిరి. నాఅల్లిక సూదులు, అల్లిన రుమాలా! సీనరీ అల్లుకున్న కర్టెన్ అయిదుటింటి తమిళనాడు భాగ్యశాలి అడిగితే యిచ్చేస్తిరి. అది అల్లటానికి నెలరోజులు పట్టింది. అదింతవరకు ఆపెద్దింటామె తిరిగి యివ్వనేలేదు. అని జావాబిచ్చింది భార్య.

అకట్లైనా? ఫరవాలేదు. తిరిగి యిచ్చేయమని చెపుతాలే. ఆమె ఫ్రెండ్లీగా వుండటమేగాక తరుచునాకోసం వస్తుంది. చాలా బావున్నది సీనరీ. లేఖ్ఖలు బావున్నాయి. అంటూనే కర్టెన్ వూడదీసింది. బల్లమీది అల్లికరుమాలా లాగేసింది. యేంచేయగలనూ మూడఃడిలాక్కొనా? నీకుపుస్తకంకొనిస్తా దారవుండలూ కొనితెస్తా. చూసి అల్లుకో. అని సముదాయించాడు భర్త.

మీరే అల్లుకోండి. స్త్రీలచేతుల్లాగా మీచేతులు నాజుగ్గా వుంటాయి. చాలా విశ్రాంతి వున్నది మీకు, అని మూతి విరిచి తల తాటించి దోడ్లో కెళ్ళిపోయింది. భార్య అర్థంలేని చూపు చూశాడు భర్త.

రెండురోజులు దొర్లాయి భార్య పొద్దున్నే డైనింగ టేబిల్ మీద- యిస్త్రీ టేబిల్క్లాత్ వరిచి, టిఫిన్ టీ అమర్చింది నలుగురికి, గారెలూ యిడ్లీలూ, ఉప్మా, టీ, అల్లంపచ్చడీ, మాగాయ నూరి పెరుగుకలిపి కొత్తిమీర తరిగికలిపిన పచ్చడి వుంచింది. నెయ్యి మధ్యగా వుంచింది

అంతాకూచున్నారు, కబుర్లాడుతూ తింటున్నారు మారు వడ్డిస్తున్నది భార్య

భర్త! పొద్దున్నే అన్నింటిలోనూ గుప్పుమని యింగువ వాసన ఇంగువడబ్బాయిటుతే అవతలపారేసివస్తా, మళ్లాకొనకు, అని లేచాడు,

కూచోండి కూచోండి అనికూచోబెట్టింది భార్య

తింటూ తింటూ లేస్తే మైలబడతారు అలాఅంటూనే మరో ప్లేటూ ముందుంచింది కంది పొడి వున్నగిన్నెస్టూను వేసి వక్కనుంచింది,

మీస్నేహితుడు రామాచారిభార్య గౌరీ అమ్మాళ్ మజ్జిగ పులుసుచేసి దానిలో పసుపూ యింగువా దట్టించిందే ఆవిడ యిచ్చిపోయిన మజ్జిగపులుసంతా మీరే స్వాహాచేశారు నాకు మిగలనేలేదు పరస్త్రీ యింగువాడితే, అందునా స్నేహితుని భార్య వాడితే గుప్పుమని యింగువ వాసన రాదన్నమాట లేకపోతే మదరాసీకావాలేమో. అనినవ్వింది భార్య. భర్త ఫ్రెండూ నవ్వారు.

నాకేం తెలుసూ నువ్వు చెప్పలేదు రుచిగావుంటేనూ, తినేశా, అని చక్కగా నవ్వాడు భర్త.

పరాయి సొమ్ము పరమాన్నంలాగా ఉంటుంది. అని వుప్మావడ్డించింది రెండవసారి.

అత్తవారు రానే వచ్చారు, పోలికలు భర్తవే వరసపెట్టి పిలుస్తుంటే యెవరు యేమౌతారో తెలిసింది. భార్య అక్షరాలా కౌసల్య చెప్పినట్టే చేసింది మునమాన లాడకుండా పూసుకు తిరుగుతున్నదే అని తెల్లబోయినా, తృప్తిపడ్డారు

భర్త ఉత్తరం పోస్టుకార్డుతెచ్చి భార్య కందిస్తూ అన్నాడు నువ్వూ నీక్లాస్‌మేట్ చిన్నప్పుడు ప్రేమలేఖలు వ్రాసుకున్నారుట మొగుడుపెళ్లాం ఆట ఆడుకున్నారుట వాడికి రావాలనీ మళ్ళా ఆడుకోవాలనీ వున్నదట రమ్మని రాసేదా? అన్నాడు

భార్య ఉత్తరం అందుకోలేదు చదవలేదు, దానివంక చూడను గూడా చూడలేదు

నేను ఆడపిల్లల బళ్లోనే చదివాను, నాచదువెంతా నేనెంతా యస్ యస్ యస్సి తప్పాను నాకు ఫ్రెండ్సులేనే లేరు అందర్నూ నాపుస్తకం అడిగేవారే నోట్సు తీసుకుని తిరిగి యిచ్చేవారుగాదు టీచర్‌తో చెప్పాక అదివూడిచ్చేది హాండ్‌రైటింగ్ వెరీగుడ్ నోస్పెల్లింగ్ మిస్టేక్స్ అని రిమార్క్ రాసింది సైన్సు టీచర్ అందుకని దాన్ని చింపి మాపాలని తీసికెళ్లింది సహాధ్యాయి ఫ్రెండ్ యెట్లా అవుతుందీ ఆ ఉత్తరం మీరే ఫోర్జరీ చేసి పోస్టుచేశారు డేట్ చూడండి పోస్టు ముద్రచూడండి వేరే వూరిపేరున్నదా? అని ఉత్తరం లాగి సరిగా చూపించి యిచ్చేసింది భార్య అక్కడేవున్న చుట్టాలు నోటిమీద ఆరాత్రికి బంధువులు కబుర్లు చెపుతుంటే, భార్య నేలమీద చాపవేసి బోర్లపడుకుని తలెత్తి చేతులు గడ్డంకింద ఆనించుకుని వింటున్నది. ఇంకా భోజనాలు కాలేదు

భర్త వచ్చాడు పక్కన కూచున్నాడు

మనింటికివాళ పొద్దాకివచ్చారు వాళ్లు తెలుసా అనడిగాడు వాళ్లమ్మాయి నీవు తెలిసినట్టు మీదబడుతూ చనవుగా మాట్లాడింది

తెలియదు ఆపిల్లతనకు సంగీతం నేర్పమని సంగీత మంటే యిష్టమనీ, గాత్రం చాలుననీ అడుగుతున్నది దానిపేరు ఆమ్మడు ఆమె పెంపుడుతల్లి యిప్పుడు సంగీత యెవరిక్కావాలీ కట్నంపోసి పెళ్లి చేయాల్సిన పనివున్నది. యెంతయెక్కువ పోస్తే అంత మంచి సంబంధం వస్తుంది. సంగీతమూవద్దు చట్టూవద్దు అన్నది అని చెప్పింది భార్య.

చెప్పినమాట వినకపోతే బాది వదిలిపెడుతుంది అని క్రియారూపంలో చూపుతున్నాడు భర్త. భార్యతన వీపుమీద ఒక్కదెబ్బవడగానే, గభీమనిదొర్లి, అవతలికివొయి లేచి నుంచున్నది. భర్తనాలుగుసార్లు బాది, అక్కడ భార్యలేదని గుర్తించి, లేచిపోయి నావేం? అని నవ్వుతూ తలెత్తాడు.

భర్తగారు తన వారితో సింహాచలం వెళ్ళారు. చందన చర్చ చూడాలిట. ఒక పెద్దవానులో, గంటకింతా అని బేరం ఫైనల్ చేసి, గుడ్డలు సంచీల్లో పెట్టించి, వానులో అమర్చి యిరికిరికి కూచుని వెళ్లారు. భోజనం అక్కడే పెట్టిస్తారుట విరాళ మిస్తే బుక్‌యిస్తారుట, అది చూపితే భోజనం పెట్టిస్తారని వివ రించారు. నాలుగోరోజున వచ్చేస్తారుట. లకీగా మీరు, వాళ్లు వెళ్ళిపోగానే అన్ లిస్టెడ్ నంబర్‌కి ఫోన్ చేశారు మనం కలుసు కోగలిగాము. అన్నది దశరధుని పెద్దభార్య.

కౌసల్య చిప్సూ, స్నాక్సూ, వేఫర్సూ, పకోడీలూ టీ వున్న ట్రే బల్లమీదుంచింది.

తీసుకోండి మీదయవల్ల నాకు కొంత విశ్రాంతి లభించింది. మంచినవల, కథానికల పుస్తకం అందాయి పుస్తక

ప్రదర్శన, ఫొటో ప్రదర్శన, చేతివనుల ప్రదర్శన చూసి వచ్చాను. యెలావుంది భర్తతో ట్రిప్ ఎంజాయ్ చేస్తున్నారా అని నవ్వుతూ అడిగింది.

రంజుగావున్నది. మీరేదో అంటే, గేలిచేస్తున్నారని కాసేపు, కోపంవల్ల అంటున్నారని కాసేపూ అనుకున్నాను చాలా యెక్కువ కొంచెం జాగ్రత్తగా వుండాలిగూడాను.

అని తినటం మొదలెట్టింది ఛీస్తింటూ మళ్లా చెప్పకెళ్లింది, మీకుచాలా ఓర్పు వుండ వుండాలి. భర్తగారికి కాస్త యెదురు తిరిగివా జవాబిచ్చినా,

నీకూ అసహనం పెరిగిపోతున్నది కోపం వస్తున్నది. మైసడాస్. నిన్నెవరూ యేమీ అనలేదు మావాళ్లు వెళ్ళిపోతారు, ఇక్కడే వుండిపోవాలనిరాలేదు? అన్నారు.

నలుగురు రష్యన్స్ వచ్చారు ఇండియా చూడాలని వచ్చారుట హూటల్లో దిగారు ఇండియాన్ ఫుడ్ యిష్టంట భర్త గారు వారిని యింటికి తెచ్చారు.

వాళ్లు రష్యన్స్, ఓరియంటల్ లాంగ్వేజస్ నేరుస్తూ స్కాలర్‌షిప్ మీద వచ్చారు. తెలుగు నేరుస్తున్నారు. నేను బాగా చెప్తానని విన్నారుట పరిషత్తులో రూమ్ యిచ్చారుట అందులో వున్నారు వారాలోజులు మనింటో వుంటారు నీకేమైనా అభ్యంతరమా యేమైనా మైలబడుతుందా? పేదమీదుంటారు అన్నారు భర్తగారు వాళ్ళను చూస్తేనే యేదేశీయులో తెలిసి పోయింది స్పెషల్‌గా చెప్పాలా? ఇంక మడిమైలలా, అందరితో డైనింగ్ రూమ్‌లో పంక్తిభోజనం చేసే మీరు, నన్ను గూడా

వారి సరసన కూచేమన్నారు పార్టీకి తీసికెళ్ళారు శ్రీడ్ సెరిమోనీ అని ఇన్విటేషన్ చూపారు వంటవాళ్ళని పరిచయం చేస్తూ, వారికులాలు చెప్పారు నేనడగలేదివివరాలూ ఒకామెను చూపి ఆమె తెలుసా? అన్నారు ప్యూర్ ఐరిష్ అని చెప్పా నీకెట్లా తెలుసని నవ్వారు మీరు, ప్లేట్లో అన్నీ పెట్టితెచ్చి నీకిచ్చి అక్కడేనుంచుని నవ్వుతూ మాట్లాడు తున్నాడే వాడు ఆఫ్రికన్ నీకెట్లా తెలుసు అన్నారు మీరు నేను తనదేశీయురాలనని గుర్తుపట్టి నవ్వుతున్నాడు. అన్నా అని పకాపక నవ్వుతున్నది.

కౌసల్యా నవ్వింది వేఘర్నుతింటూ టీతాగుతున్నది,

మిజరబుల్‌గా ఫీల్‌గావటం సద్దుకున్నదా? అని చమత్కరించింది.

ఆ. ఆ. తగ్గింది థాంక్ యెంజామ్ చేయటం నేర్చుకున్నా కాని మీరన్నట్టు విసుగేస్తుంది. ఇద్దరం టీవిచూస్తున్నాము ఒకనర్తకి కళ్ళతో అభినయం చూపుతున్నది ఆవ రకి కళ్లు బాగున్నాయి గదూ. బాగా తిప్పుతున్నది అని తాను కళ్లు తిప్పారు ఇలాగేనా? అన్నారు నల్లపాపల చుట్టూ తెల్లని పొరకమ్ముకుంటున్నది కళ్లద్దాలలోంచి పొరబాగా కనిపించింది

అలాగే మరొకసారి రాత్రిపదింటికి పెళ్లికి తీసికెళ్లారు. నిలబడి చూస్తున్నా పెళ్లికొడుకు ఒక్కసారే తలంబ్రాలబియ్యం పోసి చాలు అంటున్నాడు.

వాడు ఆఫీసర్ కలెక్టర్‌గా వేశారీవూరు ఆఅబ్బాయికి ఆసలిటువంటివి యిష్టంలేదని నాతో చెప్పాడు యేదో పెద్దల మాటమీద గౌరవముంచాంని వొప్పుకున్నాడుట పుస్తెలు గూడా

కట్టనంటాడుట పెద్దలయెదుట, నాతిచరామి అని అగ్నిచుట్టూ
తిరిగితే చాలునన్నాడట సప్తపదిచాలుట మంచివాడు అంద
గాడు, బాగాడబ్బున్నది వాడు నాకు బాగా తెలుసు కల్నల్
కొడుకు అని చెప్తుంటే భోజనాలకి రమ్మని పిలుచుకెళ్లారు.
పళ్లెలలో పెట్టి యిచ్చారు నిలబడి తింటున్నాము అక్కడా
అవలేదు.

పెళ్లికూతురికి అసంబధ మిష్టంలేదు అవసరమొస్తే
తల్లితో పోట్లాడటానికి వెనుదీయదు అంటుంటే వడ్డించుకు వస్తాను
పులావ్ బాగున్నదని తప్పించుకుపోయినా అని నవ్వి టీ తాగు
తున్నది దశరథుని పెద్దభార్య.

మీరు చాలా తక్కువ చూశారని నేనంటాను తక్కువ
విన్నారని గూడా అనచ్చు తనవాళ్లెంత గొప్పవాళ్ళో పిట్టకథ
లల్లే చెప్తారు నన్ను గేలిచేయటం మరిచిపోరు అయ్యో! డెబ్భై
అయిదేళ్ల వాడినీ అయిదుగురు కొడుకులూ, సంపాదనలేకండా
పీక్కుతింటున్నారు నువ్వమా అన్నయింటి కెళ్ళి. పిల్లలకు
బుద్ధిచెప్పరా వాళ్ళు తల్లిని కేర్ చేయటం లేదు అనినోటిమీద
చెయ్యేసుకున్నారోనాడు ఆడపిల్ల వస్తునే యివన్నీ నావీ అం
టుండిటట చాటుగా అన్నీ పుట్టింటికి సరఫరాచేస్తుండట బాగా
టీజ్ చేస్తుహాస్యాలాడుతున్నా వని అనుకూంటారు. నామేవల్లు
డికో అయిరూపాయలిచ్చి లక్షలుయిచ్చినట్టు పదేవదేగుర్తు
చేశారు.

ప్రపంచమే ఒక బైదు అయితే, జీవితం చిన్న సైజు
చెరసాల అని నేననుకుంటాను. భర్తేమో సూపరింటెండెంట్
చివరికి కూపం లాగా తోస్తుంది.

అది నిజమే నందాము. కాని కంపెనీ కావాలిగా స్నేహం వుండేవారు గూడా, యిరుగుపొరుగు వారుగూడా, బంధువులు గూడా, ఆత్మీయులుగూడా ఆకోవకే చెందుతారని నేనను కుంటాను. డిస్టర్బ్‌చేయటానికీ విసిగించటానికీ, అన్యాయంగా ప్రవర్తించటానికీ అసభ్యంగా మాట్లాడటానికీ వెనుదీయరు,

యేం చేయదల్చుకున్నారూ? కంపెనీకావాలా వద్దా? కౌసల్య హాస్యమాడింది.

చాలాథాంక్స్ ఒంటరితనం భరించలేనప్పుడు మీకు ఫోన్ చేస్తా. డీకోడ్‌చేసుకోండి కావలెను అంటె వస్తాను అని, ఈ ఆరు నెలలూ బాగానేగడిచినై పూల్‌ని యెంజాయ్ చేయటం చేసైతే ప్రపంచంలోని వింతలు చూడచ్చు మీసంగతేమిటీ మీస్వస్థానానికి వెళ్దామనుకుంటున్నారాలేదా తెలియాలి అని తానూహాస్యమాడింది.

మీరు మళ్లా ఫోన్ చేస్తానన్నారుగా నాకు బాగా ధైర్యమిచ్చారు. పాతగాడిలో బండితోలటమేగా థాంక్స్ అనిలేచింది కౌసల్య.

గుడ్‌బై డియర్ ఫ్రెండ్ మళ్లా కలుసుకుందాము. అని తేచింది దశరథుని పట్టమహిషి

-✻✻-